క్లుప్తంగా

ముసుగు పడింది



నిజామాబాద్ రూరల్: మండలంలోని ధర్మారం (బి) గ్రామంలో హైవేపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం అధికారులు ముసుగు వేశారు. గత బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన ఎలక్షన్ కోడ్‌కు తిలోదకాలు అనే వార్తకు జిల్లా ఎలక్షన్ అధికారులు స్పందించారు. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి ముసుగు కట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



జక్రాన్‌పల్లి: డిచ్‌పల్లిలోని ఎస్ఎల్‌జీ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించనున్న పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయా గ్రామాల్లోని పద్మశాలీలు తరలిరావాలని సంఘం మండల అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ పిలుపునిచ్చారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రానున్నట్లు తెలిపారు. లోలం జగదీష్, రవి, చక్రపాణి, వేణు,రాజు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో ఆదివారం జరుగనున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌లు హాజరువుతారన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్పలోగల 30 వడ్డెర కుటుంబాలు శనివారం బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి మంచిప్ప సర్పంచ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు జగదీష్, అజీమ్, సాయిరాం, మైసయ్య, లక్ష్మీనారాయణ, రాజన్న, శంకర్, వెంకటి, ఆలకుంట లక్ష్మీనారాయణ, శేఖర్, పోశెట్టి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి



మోపాల్: గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై తనిఖీలకు త్వరలో సామాజిక తనిఖీ బృందాలు రానున్నాయని, వారికి సహకరించాలని ఎంపీడీవో లింగం నాయక్ సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు, సీనియర్ మేట్లు, సామాజిక తనిఖీ బృందాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పనుల రిజిస్టర్లను బృందం సభ్యులకు అందించాలని తెలిపారు. పనుల్లో తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. ఏపీవో సునీత, డీపీఎం పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా మోహన్ రావు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ఉమ్మడి జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా చిట్టెపు మోహన్‌రావు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో సంస్థ జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు మన్నే శ్రీధర్ రావు ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. చెన్నయ్య, శ్రీధర్ రావు, నీరడి రవిలకు మోహన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సుభాష్‌నగర్: నగరంలోని బోయిగల్లి జవహర్ రోడ్డు గంగపుత్ర సంఘంలో శనివారం గంగపుత్ర నగర యూత్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లికొండ సునీల్, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక రాజు ఎన్నికయ్యారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని నియమిస్తామని వారు తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న బిగాల గణేశ్‌గుప్తా



మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- పలు డివిజన్‌లలో ఎన్నికల ప్రచారం

నిజామాబాద్‌నాగారం: నగరంలో అభివృద్ధిని చూసి, ఆలోచనతో ఓటు వేయాలని ప్రజలకు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ, గౌతమన్‌నగర్‌లో శనివారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిగాల మాట్లాడుతూ.. మీ కంటి ముందే అభ్యర్థి, ఇంటి ముందే అభివృద్ధి ఉందన్నారు. తనను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆయా డివిజన్లలో బిగాలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మేయర్ నీతూకిరణ్, ప్రభాకర్‌రెడ్డి, సుజిత్‌సింగ్‌ఠాకూర్, సత్యప్రకాష్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక..

నగరంలో శనివారం సుమారు 500మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గణేశ్ గుప్తా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిర్ప రాజు, రాజేంద్రప్రసాద్, మల్లేష్ యాదవ్, అక్బర్ హుస్సేన్, విక్రమ్ గౌడ్, పంచరెడ్డి సూరి, అంతరెడ్డి దేవి, బంటు బలరాం, నరేందర్, అనిల్ రావు, చింతకాయ రాజు, బిళ్ళ మహేష్, నర్సింహ, పుష్పాల రవి పాల్గొన్నారు.

మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం..

నగరంలోని 10,11 డివిజన్ల పరిధిలోని మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా హాజరై, మాట్లాడారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ సంక్షేమంలోఅగ్ర భాగాన ఉంటే ప్రగతిలో నిజామాబాద్ నగరం ముందువరుసలో ఉందన్నారు. నగరంలో ప్రతి గడపకు సంక్షేమం అందిస్తూనే ప్రతి డివిజన్‌ని అభివృద్ధి చేశామన్నారు. మేయర్ నీతూకిరణ్, బొడిగం కోమల్ నరేష్, సలీం సాబ్, ముజాహిద్, ముక్తర్,అహ్మద్ పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగుల కోసమే దళితబంధు



దళితుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- డిచ్‌పల్లిలో దళితుల ఆత్మీయ సమ్మేళనం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని జీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం రూరల్ నియోజకవర్గం దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారా దళితుల హక్కుల రక్షణకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత నిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 1100 మందికి దళిత బంధు మంజూరు చేశామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ భూపతిరెడ్డి, ఐదేళ్ల ప్రజలను గాలికి వదిలేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు భారీ గజమాలతో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌ను సత్కరించారు. బుద్ధుడి విగ్రహాన్ని బహూకరించారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నీరడి పద్మారావు, పాశం కుమార్, ఎస్పీ లింగం, భూమన్న, గొర్కంటి లింగన్న, బాబూరావు, విజయ్, గణేష్, ప్రమోద్, రవి వర్మ, చింత శ్రీనివాస్‌రెడ్డి, దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందరిని కలుపుకొని ముందుకు వెళ్తా





నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న భూపతిరెడ్డి.. భూపతిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలందరిని కలుపుకొని ముందుకు వెళ్తానని రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. నగరంలోని ఆయన నివాసంలో శనివారం భూపతిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎవరికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ వచ్చిన సహకరించాలని నిర్ణయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో పోడు భూముల సమస్య ఉందన్నారు. మంచిప్ప రిజర్వాయర్‌ను పాత పద్ధతిలో నిర్మించి ఈ ప్రాంతంలో గ్రామాలను ముంపుకు గురికాకుండా చూస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిని తీసివేసి రైతుల ఇబ్బందులను తొలిగిస్తామన్నారు. సారంగపూర్ సహకార చక్కెర కార్మాగారంను పునరుద్ధరణ చేసి చెరుకు రైతులను అదుకుంటామన్నారు. చెరుకు రైతులకు మళ్లీ కాంగ్రెస్ పార్టీతో మంచిరోజులు వస్తాయన్నారు.

భూపతిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

సిరికొండ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి: నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ భూపతిరెడ్డిని ప్రకటించడంతో సిరికొండ, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, ఇందల్వాయి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం జిల్లాకేంద్రంలో భూపతిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ధర్పల్లి మండలంలోని డీబీ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు ఆయా మండలాల్లో పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. నాయకులు ఇమ్మడి గోపి, నవీన్ గౌడ్, చిన్నారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వసంత్‌రావు, లక్ష్మణ్, వినోద్, బాకారం రవి, భూషన్‌రెడ్డి, అసీఫ్, ఎర్రన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే.. అభివృద్ధి చేస్తా..



నందిపేట్(ఆర్మూర్): తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వన్నెల్ కే, సిద్దాపూర్, కుద్వాన్‌పూర్, జోర్పూర్ గ్రామాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు. పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. నాయకులు పెంట ఇంద్రుడు, మంద మహిపాల్, దేగాం గంగారెడ్డి, సాయరెడ్డి, బైండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణమ్మను విమర్శించే స్థాయి ప్రశాంత్‌రెడ్డికి లేదు



కమ్మర్‌పల్లి: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మను విమర్శించే స్థాయి మంత్రి ప్రశాంత్‌రెడ్డికి లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన తల్లి అన్నపూర్ణపై మంత్రి వేముల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తన తల్లిని గౌరవిస్తే తాను ఆయనను గౌరవిస్తానని వెల్లడించారు. నాయకులు కట్ట సంజీవ్, రెంజర్ల గంగారాం, చింత ప్రవీణ్, రెంజర్ల గంగాధర్, కొత్తపల్లి అరుణ్, కుంట భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి



ఆర్మూర్: పట్టణంలో వచ్చే నెల 3న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ) చైర్మన్ ద్యాదరి బాలమల్లు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కోరారు. ఆర్మూర్ శివారులో బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం తప్పదని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ పాలనపై తీవ్ర వ్యతిరేకత



ఫుట్‌బాల్ ఆడుతున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా తనకు అవకాశమివ్వాలని బీజేపీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో శనివారం ఆయన వాకర్స్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా క్రికెట్, ఫుట్‌బాల్ ఆడి అందరి మన్ననలు పొందారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ధన్‌పాల్‌కు మద్దతు ప్రకటించారు. నాయకులు మంచాల జ్ఞానేందర్, లాభిషెట్టి శ్రీనివాస్, వెంకటేష్, వెంకటరమణ, దేవ రాజ్, గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి శనివారం పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అధికారమిస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించడం శుభపరిణామమన్నారు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి బీజేపీకి అధికారమివ్వాలని, బీసీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. మోదీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. బీసీ సీఎం ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ నగరంలో సంబురాలు నిర్వహించారు. అర్బన్ అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, కోడూరు నాగరాజు, రాగి నారాయణ యాదవ్, శీల శ్రీనివాస్, రాజ్‌కుమార్, నరేష్, సురేష్, పోలీస్ శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మోపాల్: ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రం శివారులో పోలీసులు శనివారం వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఏఎస్ఐ దయాళ్‌సింగ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి, వాహనదారులకు పలు సూచనలు, సలహాలు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



మెట్టుమర్రితండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



జలాల్పూర్ గ్రామంలో..



నల్లవెల్లిలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని జలాల్పూర్, శ్రీనగర్ గ్రామాలలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం రూరల్ ఎంపీడీవో మల్లేష్ ప్రారంభించారు. సీసీ సంతోష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని మెట్టుమర్రితండాలో కొనుగోలు కేంద్రంను సీసీ రాజేందర్ ప్రారంభించారు. వీవోఏ మూన్‌సింగ్, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: నల్లవెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో తేజాగౌడ్ ప్రారంభించారు. క్యాషియర్ రాజన్న, ఏఈవో శ్రీహరి, డైరెక్టర్లు మురళి,శ్రీనివాస్,మనోహర్, ఆపరేటర్ శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

చిన్నారికి అరుదైన చికిత్స



నిజామాబాద్‌నాగారం: 14 ఏళ్ల చిన్నారిని ప్రాణాంతక చర్మ వ్యాధి నుంచి కాపాడామని యశోద హాస్పిటల్ వైద్య బృందం సభ్యులు, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిర్మల్ జిల్లాకు చెందిన శ్రేయ ఠాకూర్ అనే పద్నాగేళ్ల బాలిక ఈ నెల10న ఎపిడెర్మల్ నెక్రోలీసిస్ సమస్యతో వచ్చారన్నారు. వెంటనే చిన్నారికి వెంటిలేషన్‌పై ఉంచి అరుదైన వైద్యాన్ని అందించి, కాపాడమన్నారు. ఈసందర్భంగా చిన్నారి తండ్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,000	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	58,090	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోజిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30
	లియో(తెలుగు)-1.25,7.30,10.35
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30
	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	తేజస్(హిందీ)-12.45
	లియో(తెలుగు)-3.25 10.15
	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50
స్క్రీన్-2	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35
	తేజస్(హిందీ)-4.40,7.20,10.00
స్క్రీన్-3	లింగోచ్చా(తెలుగు)-12.40
	భగవంత్ కేసరి(తెలుగు)-3.40
	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05
	దీమహి(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఒక్కడే-1(తెలుగు)-1.15
	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55
	ఓట్(తెలుగు)-7.20
	భగవంత్ కేసరి(తెలుగు)-10.20
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)

సంక్షిప్తం

ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థలకు ఐఎస్‌వో సర్టిఫికెట్



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ లభించింది. నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి విద్యా సంస్థలకు అందించే ఐఎస్‌వో 21001:2018 సర్టిఫికెట్‌ను హైదరాబాద్‌కు చెందిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ లిమిటెడ్ అందజేసింది. కళాశాలలో శనివార తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ ఆంజనేయులు, సంస్థ ప్రతినిధులు శివయ్య అవార్డును ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ మారయ్యగౌడ్‌కు అందజేశారు.

విద్యార్థులకు అన్నప్రసాదం



నిజామాబాద్‌అర్బన్: అర్సపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం సుక్వత్ సింగ్ సోకి ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు ద్వారకదాస్ అగర్వాల్, సూర్యపాల్, భూషణ్‌చారి, అనిల్ పాటిల్, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, రమణయ్య, రాజు,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



నిజామాబాద్‌నాగారం: కరీంనగర్‌లో ఇటీవల తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ ఇంటర్ డిస్ట్రిక్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజయ్ హైస్కూల్‌కు చెందిన 4వ తరగతి విద్యార్థి చెరూబా ఎమరీస్ పాల్గొని మూడో స్థానంలో నిలిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. నవంబర్ 13 నుంచి 26వరకు అస్సాంలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని శనివారం పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా సుభాష్



సుభాష్‌నగర్: బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుభాష్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం మోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు శనివారం పార్టీ కార్యాలయంలో సుభాష్‌కు నియామకపత్రం అందజేశారు.నాయకులు శీల శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.